# యాంటీబయాటిక్ ఏఐ .. ఉద్యోగులకు 'రైట్ టు డిస్‌కనెక్ట్'

## దేశంలో తొలి పునర్వినియోగ హైబ్రిడ్ రాకెట్ 'రూమీ-1'

- ఈ 'రూమీ-1' రాకెట్‌ను చెన్నై ఈసీఆర్‌లోని తిరువిడంద్తై తీర గ్రామం నుంచి ప్రయోగించారు. దేశంలో తొలిసారి ప్రయోగించే పునర్వినియోగ హైబ్రిడ్ రాకెట్ ఇదే. హైడ్రాలిక్ మొబైల్ కంటైనర్ లాంచ్‌ప్యాడ్‌పై ప్రయోగించారు.
- ఆగస్టు 24న ప్రయోగించిన ఈ రాకెట్‌లో కిలో కంటే బరువు తక్కువున్న 3 క్యూబ్ ఉపగ్రహాలు, అంతకంటే తక్కువ బరువుతో ఉన్న 50 పికో ఉపగ్రహాలు ఉన్నాయి.





- 80 కిలోల బరువు ఉండే ఈ రాకెట్‌ను 'స్పేస్‌జోన్ ఇండియా సంస్థ' తయారుచేసింది.
- ఒక విమానం నింగిలోకి ఎగిరి నిర్ణీత ఎత్తులో వెళ్లి తిరిగి భూమి మీదికి వస్తుందో అలాంటి సాంకేతికతనే 'రూమీ 1' రాకెట్‌కు వినియోగిస్తున్నారు.
- భూ ఉపకక్ష్యలోకి ఉపగ్రహాలు వెళ్లేలా రాకెట్ పైకి పయనిస్తుంది. అక్కడికి వెళ్లేలోపు శకలాలు తిరిగి భూమికి చేరేలా రాకెట్లోనే ప్యారాచూట్లను ఉంచుతున్నారు. నిర్ణీత దూరం వరకు వెళ్లాక శకలాలు కిందకు జారి, భూమికి కొంత ఎత్తుకు చేరేసరికి ప్యారాచూట్లు తెరచుకుని సురక్షితంగా దిగడం దీని సాంకేతికత.
- సెన్సర్ల సాయంతో ఆ శకలాల్ని సేకరించి తిరిగి మరో రాకెట్ వినియోగానికి ఉపయోగిస్తారు. తద్వారా ప్రయోగ ఖర్చు బాగా తగ్గుతుందని స్పేస్‌జోన్ ఇండియా తెలిపింది.

**మిషన్ రూమీ 2024**

- రోదసీలో శకలాలు పేరుకుపోతున్న నేపథ్యంలో ఇంధనం పోగా మిగిలిన రాకెట్‌ను తిరిగి భూమికి తెచ్చి పునర్వినియోగించేలా 'మిషన్ రూమీ 2024'ను ఈ సంస్థ ప్రారంభించింది.
- పికో ఉపగ్రహాలు: వాతావరణ పరిస్థితులు, కాస్మిక్ రేడియేషన్, యూవీ రేడియేషన్, గాలి నాణ్యత తదితరాల్ని సేకరించేలా క్యూబ్ ఉపగ్రహాల్ని నింగిలో కంపన స్థాయిని, ఓజోన్ పొర పరిస్థితిని, ఇతర పర్యావరణ పరిస్థితుల్ని గుర్తించేలా పికో ఉపగ్రహాల్ని ఉపయోగిస్తున్నారు.

## యాంటీబయాటిక్ ఏఐ

- యూనివర్సిటీ ఆఫ్ మనిటోబా(కెనడా) పరిశోధకులు ఏఐ టెక్నాలజీలో ఒక భాగమైన ఎక్స్‌ప్లెయినేబుల్ ఏఐ (ఎక్స్‌ఏఐ) సాయంతో మెరుగైన, తక్కువ దుష్ప్రభావాలు చూపే యాంటీ బయాటిక్ మందులను తయారు చేసేందుకు పరిశోధకులు ప్రయోగాలు చేస్తున్నారు.
- ప్రిడిక్టివ్ ఏఐ మోడళ్లను పరీక్షించటానికి మేధావులు వాడుకునే దీన్ని సరికొత్త అవసరాల దిశగా మళ్లిస్తున్నారు. రకరకాల సందర్భాలకు ఎక్స్-ఏఐని వర్తింపజేస్తున్నప్పటికీ మనిటోబా యూనివర్సిటీ పరిశోధకులు యాంటీ బయాటిక్ మందుల తయారీకి వాడుకుంటున్నారు.
- ఏఐ దాదాపు సర్వశక్తిమంతమైనదే అయినా చాలా మోడళ్లు 'బ్లాక్ బాక్సు'ల మాదిరిగా వ్యవహరిస్తాయి. నిర్ణయాలు తీసుకోవటం పారదర్శకంగా ఉండదు. ఇది మందుల ఆవిష్కరణ వంటి కీలక రంగాల్లో అపనమ్మకానికి దారితీస్తుంది. దీన్ని అధిగమించటానికి పరిశోధకుల బృందం ఎక్స్-ఏఐ సాయంతో ఏఐ డ్రగ్ డిస్కవరీ నమూనాలకు శిక్షణ ఇచ్చింది. ముఖ్యంగా వినూత్న యాంటీబయాటిక్ క్యాండిడేట్లను గుర్తించేందుకు తర్ఫీదు ఇచ్చింది.




గ్రూప్స్ ప్రత్యేకం
**కరెంట్ అఫైర్స్**

- రోజురోజుకీ బ్యాక్టీరియా యాంటీబయాటిక్ మందులను తట్టుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకుంటున్న నేపథ్యంలో ఇలాంటి ప్రిడిక్టివ్ ఏఐ నమూనాలు తప్పనిసరి అవసరంగా మారాయి.
- శరీరంపై మందులు చూపే ప్రభావాలను అంచనా వేయటానికి శాస్త్రవేత్తలు ముందుగా ఏఐ మోడళ్లకు మందుల రసాయన సమాచారాన్ని అందించారు. అనంతరం ఎక్స్-ఏఐ మోడళ్లను సిద్ధం చేశారు. ఏఐ మోడళ్లు వేసిన అంచనాల వెనుక మాలిక్యులర్ గుణగణాలను కచ్చితంగా పరీక్షించే పనిని వీటికి అప్పగించారు.
- మానవ రసాయన శాస్త్రవేత్తలు గుర్తించే అవకాశం లేని అంశాలనూ ఎక్స్-ఏఐ పట్టుకుంది. ఉదాహరణకు పెన్సిలిన్‌లోని కోర్ నిర్మాణాల కంటే నాన్ కోర్ నిర్మాణాలే ముఖ్యమని గుర్తించింది.
- అంచనా వేసిన యాంటీబయాటిక్ కాంపౌండ్స్‌ను పరీక్షించటానికి పరిశోధకులు మైక్రోబయాలజీ ప్రయోగశాలల సాయం తీసుకున్నారు. ఔషధ ఆవిష్కరణలో ఏఐ అపనమ్మకం కలిగించేదే అయినా దీన్ని ఆమోదించే అవకాశమే ఎక్కువని పరిశోధకులు భావిస్తున్నారు.

## ప్రపంచంలో అత్యుత్తమ కేంద్ర బ్యాంకర్‌గా ఆర్‌బీఐ



- ప్రపంచంలో అత్యుత్తమ కేంద్ర బ్యాంకర్‌గా వరుసగా రెండోసారి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ ఎంపికయ్యారు.
- అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ఇచ్చిన గ్లోబల్ ఫైనాన్స్ సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్స్ 2024లో శక్తికాంత దాస్‌కు 'ఏ+' రేటింగ్ లభించింది.
- ఏ+ రేటింగ్‌ను ప్రపంచంలో ముగ్గురు కేంద్ర బ్యాంక్ గవర్నర్‌లకు ఇవ్వగా అందులో దాస్ అగ్రస్థానం పొందారు. తర్వాతి స్థానాల్లో డెన్మార్క్‌కు చెందిన క్రిస్టియన్ కెటెల్ థామ్సన్, స్విట్జర్లాండ్ గవర్నర్ థామస్ జే జోర్డాన్ ఉన్నారు.
- ద్రవ్యోల్బణం, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు, ఆర్థిక స్థిరత్వం, వడ్డీ రేట్ల నిర్వహణ ఆధారంగా కేంద్రబ్యాంకుల గవర్నర్లకు (ఎ) నుంచి (ఎఫ్) వరకు గ్రేడ్‌లను కేటాయించారు.
- అద్భుత పనితీరుకు (ఎ), అధ్వాన పనితీరుకు (ఎఫ్) రేటింగ్ ఇచ్చారు.

## హై రిస్క్ హిమానీనదాలను గుర్తించి, పర్యవేక్షిస్తున్న ఎన్‌డిఎంఎ




- హిమాలయాల్లోని హిమానీ నదాలు (గ్లేసియర్స్) తరుచూ వరదలు సంభవిస్తుండటంతో జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) అప్రమత్తమైంది. 189 హై రిస్క్ హిమానీనదాలను గుర్తించి, పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. వాటి కారణంగా వచ్చే ప్రమాదాలను తగ్గించడానికి ప్రతిపాదిత చర్యలను ఖరారు చేసినట్లు ఎన్‌డీఎంఏ తెలిపింది.
- వాటిలో భాగంగా ఈ సరస్సులను పరిశోధించడానికి నిపుణుల బృందాలను ఏర్పాటు చేయడం, సరస్సు-తగ్గించే చర్యలు (సరస్సులు పొంగిపొర్లకుండా తటస్థంగా ఉండేలా చేయడం), దిగువ ప్రాంతాల్లో నష్టాన్ని తగ్గించడానికి యత్నించడం వంటి చర్యలను చేపట్టనుంది.

**నేషనల్ గ్లేసియల్ లేక్ అవుట్‌బర్స్ట్ ఫ్లడ్స్ రిస్క్ మిటిగేషన్ ప్రోగ్రాం**

- నేషనల్ గ్లేసియల్ లేక్ అవుట్‌బర్స్ట్ ఫ్లడ్స్ రిస్క్ మిటిగేషన్ ప్రోగ్రాం (ఎన్‌జీఆర్‌ఎంపీ) పథకాన్ని జూలై 25న కేంద్రం ఆమోదించింది.
- భారత్‌లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో దాదాపు 7,500 హిమానీ నద సరస్సులు ఉన్నాయి. వాటిలో కొన్ని రిమోట్ సెన్సింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నారు.
- ఆ ప్రాంతాలను ప్రత్యక్షంగా సందర్శించడం ద్వారా మాత్రమే హిమానీనదాల ప్రభావాన్ని అంచనావేయడం సాధ్యమవుతుంది. అయితే ఆ ప్రాంతాలకు చేరుకోవడం కష్టం. జూలై నుంచి సెప్టెంబర్ వరకు మాత్రమే ఆ ప్రాంతాలకు వెళ్లేందుకు అనువుగా ఉంటాయి.
- సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) 2023 అక్టోబర్ నివేదికలో 902 హిమానీనదాలను, నీటి వనరులను శాటిలైట్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొంది.
- హిమానీ నదాలకు సమీపంలో, దిగువ ప్రాంతాల్లో ఆటోమేటెడ్ వెదర్ అండ్ వాటర్ లెవల్ మానిటరింగ్ స్టేషన్స్ (ఏడబ్ల్యూడబ్ల్యూఎస్), అలాగే ముందస్తు హెచ్చరిక వ్యవస్థ (ఈడబ్ల్యూఎస్)లను ఏర్పాటు చేయడం ద్వారా సాంకేతికంగా ప్రమాదాలను అంచనా వేయడం ఈ పథకం లక్ష్యంగా పెట్టుకుంది. సిక్కింలో ఆరుసార్లు, లడఖ్‌లో ఆరుసార్లు, హిమాచల్‌ప్రదేశ్‌లో ఒకసారి, జమ్మూ కశ్మీర్‌లో రెండుసార్లు కలిపి 15 సార్లు బృందాలు పర్యవేక్షణ చేపట్టాయి.



## చంద్రుడి దక్షిణ ధ్రువం ఉపరితలంపై భారీ శిలాద్రవం

- చంద్రుడిపై అన్వేషణలో భాగంగా ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3, అందులోని విక్రమ్ ల్యాండర్‌లో ఉన్న ప్రజ్ఞాన్ రోవర్100 మీటర్లు ప్రయాణించి కీలక సమాచారాన్ని సేకరించింది.
- ఈ సమాచారాన్ని అహ్మదాబాద్‌లోని ఫిజికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీ పరిశోధకులు విశ్లేషించగా 4.5 బిలియన్ సంవత్సరాల క్రితం చంద్రుడి దక్షిణ ధ్రువం ఉపరితలంపై భారీ శిలాద్రవం ఉండేదన్న వాదనకు బలాన్ని చేకూర్చే విషయాన్ని వెల్లడించిందని పేర్కొన్నారు.

## ఉద్యోగులకు రక్షణగా సరికొత్త చట్టం 'రైట్ టు డిస్‌కనెక్ట్'

- ఉద్యోగుల సంరక్షణకు 'రైట్ టు డిస్‌కనెక్ట్ చట్టాన్ని' ఆస్ట్రేలియా ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. దీని ప్రకారం పని గంటలు పూర్తయిన తర్వాత తమ బాసులను పట్టించుకోవాల్సిన అవసరం లేకుండా పోతుంది. దీంతో వారికి పని నుంచి దూరంగా వ్యక్తిగత జీవితం గడిపే అవకాశం లభించనుంది.
- ఉద్యోగులకు వారి మొబైల్ పరికరాలను స్విచ్ ఆఫ్ చేసే హక్కును కల్పించే ఇలాంటి చట్టాలు ఫ్రాన్స్, జర్మనీ, యూరోపియన్ యూనియన్‌లోని ఇతర దేశాల్లో ఇప్పటికే అమల్లో ఉన్నాయి.
- దీంతో వారికీ వర్క్ నుంచి కాస్త దూరంగా పర్సనల్ లైఫ్ లీడ్ చేసే అవకాశం లభించనుంది. ఈ చట్టాన్ని ఆస్ట్రేలియాలో ఫిబ్రవరిలోనే పాస్ చేశారు.
- ఈ కొత్త చట్టంలో సదరు ఉద్యోగి హోదా, యజమానితో మాట్లాడేందుకు తిరస్కరణ, సంస్థలు చెప్పే కారణాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవడం వంటి మినహాయింపులు ఉన్నాయి. కానీ ఈ మినహాయింపుల వల్ల చట్టం అమలు కష్టమవుతుందని ఉద్యోగ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.
- ఆస్ట్రేలియాలోని 'ఫెయిర్ వర్క్ యాక్ట్'లోని లోపాలను పూడ్చేందుకు ఈ సరికొత్త చట్టాన్ని అమలుచేశారు. తక్కువ వేతనాలు ఇవ్వడాన్ని క్రిమినలైజ్ చేసేందుకు కూడా ప్రయత్నాలు మొదలుపెట్టారు. దీంతోపాటు యజమానులు ఉద్యోగులను నియమించుకొనే చట్టాల్లో కూడా మార్పులు తీసుకురానున్నారు.



- ఇప్పటికే ఫ్రాన్స్, జర్మనీ తదితర ఐరోపా దేశాల్లో ఉద్యోగులు పని గంటల తర్వాత తమ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసుకొనేలా చట్టాలు ఉన్నాయి. యూకేలో కూడా లేబర్ పార్టీ ప్రభుత్వం 'రైట్ టు డిస్‌కనెక్ట్' చట్టాన్ని అమలు చేయాలని చూస్తోంది.

**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్
అకాడమీ, హైదరాబాద్



## విద్య, ఉద్యోగ సమాచారం

### ఐఐఎస్సీలో...

**ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 12
- **పోస్టులు:** ప్రిన్సిపల్ ప్రాజెక్ట్ అసోసియేట్, సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ అసిస్టెంట్, ప్రాజెక్ట్ అసోసియేట్-2
- **అర్హతలు:** బీఈ/బీటెక్ (ఇంజినీరింగ్)/ఎంబీఏ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 12
- **వెబ్‌సైట్:** https://iisc.ac.in

### ఐసర్‌లో...

**మొహాలీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** లైబ్రరీ ప్రొఫెషనల్
- **అర్హతలు:** డిగ్రీ, ఎంఎల్ఐఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 6
- **వెబ్‌సైట్:** https://www.iisermohali.ac.in

### ఐఐఎస్‌టీలో...

**తిరువనంతపురంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఐఎస్‌టీ)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 13
- **పోస్టులు:** సీనియర్ ప్రాజెక్ట్ ఫెలో, జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో, రీసెర్చ్ అసిస్టెంట్, ప్రాజెక్ట్ అసిస్టెంట్
- **అర్హతలు:** పోస్టును బట్టి సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్, ఎంఈ లేదా ఎంటెక్ లేదా ఎమ్మెస్సీ, ఎంఏ ఉత్తీర్ణత ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 5
- **వెబ్‌సైట్:** https://www.iist.ac.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్-1 : తెలంగాణ చరిత్ర, ఉద్యమ చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఆదేశిక సూత్రాలు రాజ్యాంగంలోని ఏ భాగంలో ఉన్నాయి?

**ఆగస్టు 22 తరువాయి..**

గ్రూప్స్ ప్రత్యేకం
**పాలిటీ బిట్స్**

291. ప్రాథమిక హక్కుల్లో కింది ఏ వర్గం ప్రస్తావన లేదు?
1. వికలాంగులు 2. మహిళలు
3. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు
4. 2, 3

292. పంపిణీ న్యాయం అనే ఉద్దేశం రాజ్యాంగంలోని కింది ఏ అధికరణల ద్వారా పొందుపరచిన ఆదేశిక సూత్రాల్లో ఉంది?
1. అధికరణ 39 (ఎ) &(బి)
2. అధికరణ 39 (బి) &(సి)
3. అధికరణ 39 (సి) &(డి)
4. అధికరణ 39 (ఇ) &(ఎఫ్)

293. ఆదేశిక సూత్రాలకు సంబంధించి కింది అధికరణలను (లిస్ట్-1) వాటిని పార్ట్-4లో చేర్చిన రాజ్యాంగ సవరణలను (లిస్ట్-2) జతపరిచి సరైన కోడ్‌ను సూచించండి.

| లిస్ట్-1 | లిస్ట్-2 |
|---|---|
| 1. అధికరణ 39 (ఎ) | ఎ. 44వ సవరణ |
| 2. నూతన అధికరణ 45 | బి. 42వ సవరణ |
| 3. అధికరణ 43-బి | సి. 86వ సవరణ |
| 4. అధికరణ 48-ఎ | డి. 95వ సవరణ |

1. ఎ-2, బి-3, సి-4, డి-1
2. ఎ-3, బి-2, సి-1, డి-4
3. ఎ-2, బి-3, సి-1, డి-4
4. ఎ-1, బి-2, సి-3, డి-4

294. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక విధులకు సంబంధించి సరైనవి?
1. ప్రాథమిక విధులను రిట్ జ్యూరిస్‌డిక్షన్ ద్వారా అమలు చేయవచ్చు
2. ప్రాథమిక విధులు మొదటి నుంచి రాజ్యాంగంలో భాగం
3. స్వరణ్‌సింగ్ కమిటీ సిఫారసుల ద్వారా ప్రాథమిక విధులు రాజ్యాంగంలో భాగమయ్యాయి
4. ప్రాథమిక విధులు భారత పౌరులతో పాటు విదేశీయులకు కూడా వర్తిసాయి

295. కింది వాటిలో భారత పౌరుల ప్రాథమిక విధి కానిది?
1. భారతదేశ ఐక్యత, సమగ్రతను పరిరక్షించడం
2. పౌరుల ప్రైవేట్ ఆస్తులను రక్షించడం
3. మానవత్వాన్ని పెంపొందించడం
4. దేశాన్ని రక్షించడం

296. 'రాజ్యం ప్రత్యేక శ్రద్ధతో బలహీన వర్గాల ప్రజలు, అతి ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, విద్యా ఆర్థిక ప్రయోజనాల ప్రోత్సాహకానికి, వారిని సాంఘిక అన్యాయం, అన్ని రకాల దోపిడీల నుంచి రక్షించడానికి పాటు పడుతోంది'. ఈ అంశం భారత రాజ్యాంగంలోని ఏ భాగంలో ఉంది?
1. ప్రాథమిక హక్కులు
2. ఆదేశిక సూత్రాలు
3. ప్రాథమిక విధులు
4. సమానత్వపు హక్కు

297. రాజ్యాంగంలో ఏ అధికరణ సామాజిక న్యాయం అనే భావనను కలిగి ఉంది?
1. 38వ అధికరణ
2. 39వ అధికరణ
3. 40వ అధికరణ
4. 37వ అధికరణ

298. భారత రాజ్యాంగంలోని ఏ ప్రకరణల్లో వికలాంగుల సంక్షేమం పేర్కొనబడింది?
1. 41 2. 42 3. 4 4. 51

299. కింది వాటిలో ఏ రాజ్యాంగ ప్రకరణ సంపద, ఉత్పాదక సాధనాలు కొద్ది మందిలో మాత్రమే కేంద్రీకృతం కారాదని ప్రభుత్వాన్ని నిర్దేశిస్తుంది?
1. ఆర్టికల్ -39(సి)
2. ఆర్టికల్ -39(బి)
3. ఆర్టికల్ -39(డి)
4. ఆర్టికల్ -39(ఇ)

300. భారత రాజ్యాంగంలో ఆదర్శ సంక్షేమ రాజ్యం గురించి దేనిలో పొందుపరిచారు?
1. పీఠిక 2. ఆదేశిక సూత్రాలు
3. ప్రాథమిక హక్కులు
4. 7వ షెడ్యూల్

301. అంతర్జాతీయ శాంతి భద్రతలను ప్రోత్సహించాలన్న అంశాన్ని మన రాజ్యాంగంలో ఎందులో చేర్చారు?
1. రాజ్యాంగ పీఠిక
2. ఆదేశిక సూత్రాలు
3. ప్రాథమిక విధులు
4. తొమ్మిదో షెడ్యూల్

302. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగంలోని ఏ భాగంలో ఉన్నాయి?
1. భాగం-I 2. భాగం-II
3. భాగం -III 4. భాగం-IV

303. రాజ్యాంగంలో ప్రాథమిక విధులు ఏ కమిటీ సిఫారసు వల్ల చేర్చబడినవని భావింపబడుతున్నది?
1. స్వరణ్ సింగ్ కమిటీ
2. నరసింహారావు కమిటీ
3. చవాన్ కమిటీ
4. బూటా సింగ్ కమిటీ

304. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఏ ఆర్టికల్ మేరకు సాంఘిక విధానం పాటించాలి?
1. ఆర్టికల్ 35 2. ఆర్టికల్ 38
3. ఆర్టికల్ 36 4. ఆర్టికల్ 37

305. రాజ్యాంగం అధికరణ 39(సి) కలుగజేసేది?
1. పిల్లల సంక్షేమం
2. అందరికీ భౌతిక వనరులు
3. ఐశ్వర్యం (సంపద) కొందరికే చెందడాన్ని అరికట్టడం
4. సాంఘిక సంక్షేమం


306. రాజ్యాంగం 86వ సవరణ కలుగజేసేది?
1. పిల్లల విద్య
2. మత సామరస్యం
3. మహిళల సాధికారత (స్వశక్తీకరణం)
4. వృద్ధులకు పెన్షన్ విధానం

307. 2010లో ఏప్రిల్‌లో ప్రాథమిక బాధ్యతను చట్టం కల్పించిన హక్కుగా పరిగణించబడింది?
1. 6-10 సంవత్సరాల పిల్లలను చదివించడం
2. మహాత్మాగాంధీని గౌరవించడం
3. న్యాయమైన పోటీతత్వం పెంపొందిచడం
4. వాతావరణ రక్షణ

308. ఆదేశిక సూత్రాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థ గురించి ప్రస్తావన గల నిబంధన?
1. 40 2. 42
3. 44 4. 45

309. ప్రాథమిక బాధ్యతలు చేర్చిన అధికరణ?
1. 300 ఎ 2. 51 ఎ
3. 257 ఎ 4. 32

310. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా అన్ని/ఏదైనా ఆదేశిక సూత్రాలకు ప్రాధాన్యం ఇవ్వడం చెల్లదని సుప్రీంకోర్టు ఏ కేసులో తెలిపింది?
1. మేనకా గాంధీ
2. మినర్వామిల్స్
3. గోలక్‌నాథ్
4. కేశవానంద భారతి




311. స్త్రీలను కించపరచకుండా స్వస్తి పలికే ప్రాథమిక బాధ్యతకు సంబంధించిన అధికరణ?
1. అధికరణ 51 A (C)
2. అధికరణ 51 A (D)
3. అధికరణ 51 A (E)
4. అధికరణ 51 A (F)

312. రాజ్యాంగంలో ప్రజా సంక్షేమం కోసం ఉపయోగపడే విభాగం?
1. విభాగం-I 2. విభాగం-II
3. విభాగం-III 4. విభాగం-IV

313. బాల్యం & యవ్వనం పరిరక్షించే అధికరణ?
1. అధికరణ 39(ఎ)
2. అధికరణ 39(డి)
3. అధికరణ 39(ఎఫ్)
4. అధికరణ 39(ఇ)

314. కార్మికులకు యాజమాన్యంలో భాగస్వాములను చేయడానికి ఉద్దేశించిన అధికరణ?
1. అధికరణ 41(A)
2. అధికరణ 43(A)
3. అధికరణ 39(A)
4. అధికరణ 51(A)

315. రాజ్యాంగంలోని అధికరణ 39 (సి) ఉద్దేశం?
1. వనరుల పంపిణీ
2. మహిళా సంక్షేమం
3. సంపద కొందరి వద్ద కేంద్రీకృతంగా అడ్డుకోవడం
4. బాలల సంక్షేమం

316. న్యాయ వ్యవస్థను కార్యనిర్వాహక వ్యవస్థ నుంచి వేరు చేయడం అనేది కింది వాటిలో ఎందులో పేర్కొన్నారు?
1. రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లో
2. కోర్టు తీర్పుల్లో
3. ఆదేశిక సూత్రాల్లో
4. రాజ్యాంగ ప్రవేశికలో

317. రాజ్య విధాన ఆదేశిక సూత్రాలను చేర్చే ఉద్దేశం?
1. రాజకీయ ప్రజాస్వామ్యం
2. సామాజిక ప్రజాస్వామ్యం
3. గాంధేయ ప్రజాస్వామ్యం
4. సాంఘిక, ఆర్థిక ప్రజాస్వామ్యం

318. వీటిలో ఏ రాజ్య విధాన ఆదేశిక సూత్రాల్లో ఒకటి ప్రపంచ శాంతి, భద్రతను పెంపొందించాలనే అంశానికి సంబంధించినది?
1. 51 2. 48ఎ 3. 43ఎ 4. 41

319. కింది వివరణలు పరిశీలించండి.
ఎ. పురుషులకు, స్త్రీలకు సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని ప్రోత్సహించే ఎటువంటి నిబంధన భారత రాజ్యాంగంలో లేదు.
బి. వెనుకబడిన తరగతులను భారత రాజ్యాంగం నిర్వచించదు
పై వాటిలో సరైనవి?
1. ఎ 2. బి. 3. ఎ, బి
4. ఎ, బి కాదు

320. కింది వాటిలో ఏది/ ఏవి రాజ్య విధాన ఆదేశిక సూత్రాల్లో ఉన్నది/ఉన్నాయి?
1. మనుషులతో వ్యాపారం, బలవంతపు చాకిరీ నిషేధం
2. వైద్య ప్రయోజనాలకు మినహాయించి ఆరోగ్యానికి భంగం కలిగించే మత్తు పానీయాలు, ఇతర మాదక ద్రవ్యాల సేవనం నిషేధం
సరైన జవాబును గుర్తించండి?
1. ఎ 2. బి
3. ఎ, బి 4. ఎ, బి కాదు

321. భారత రాజ్యాంగంలో 'ఆర్థిక న్యాయం' అనే ఆశయం కింది అంశాల్లో ఎక్కడ పొందుపరిచారు?
1. ప్రవేశిక, ప్రాథమిక హక్కులు
2. ప్రవేశిక, రాజ్య విధాన ఆదేశిక సూత్రాలు
3. ప్రాథమిక హక్కులు, రాజ్య విధాన ఆదేశిక సూత్రాలు
4. పైవేవీ కావు

322. స్వరణ్‌సింగ్ కమిటీ ఏ ప్రశ్నను పరిశీలించింది?
1. జమ్మూ కశ్మీర్ ప్రాతిపదికన పంజాబ్‌కు ఎక్కువ స్వతంత్రత
2. భారతదేశానికి అధ్యక్ష తరహా ప్రభుత్వ అనుగుణ్యతను పరిశీలించడం
3. ప్రాథమిక హక్కుల కంటే ఉన్నతమైన హోదాను రాజ్యవిధాన ఆదేశిక సూత్రాలకు కల్పించడం
4. పాలన సంస్కరణలు

323. భారత రాజ్యాంగం ప్రకారం కింది వాటిలో ప్రాథమిక విధి కానిది?
1. పబ్లిక్ ఎన్నికల్లో ఓటు వేయడం
2. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవడం
3. ప్రజల ఆస్తిని సంరక్షించడం
4. రాజ్యాంగానికి కట్టుబడి ఉండి దాని ఆదర్శాలను గౌరవించడం

324. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక విధుల్లో ఉన్న అంశాలు కింది వాటిలో ఏవి?
1. మన విభిన్న సాంస్కృతిక సంపన్న వారసత్వాన్ని కాపాడుకోవడం
2. సామాజిక దురన్యాయం నుంచి బలహీన వర్గాలను రక్షించడం
3. శాస్త్రీయ దృక్పథాన్ని, విరోచిత కౌశలాన్ని పెంపొందించుకోవడం
4. వ్యక్తిగతంగా, సమష్టిగా ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి కృషి చేయడం
కింది సంకేతాలను ఉపయోగించి సరైన జవాబును గుర్తించండి.
1. ఎ, బి 2. బి
3. ఎ, బి ,డి 4. ఎ, బి, సి, డి

325. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన రాజ్య విధాన ఆదేశ సూత్రాలను పరిశీలించండి.
1. పౌరులకు ఉమ్మడి పౌరస్మృతి కలుగజేయడం
2. గ్రామ పంచాయతీలను వ్యవస్థీకరించడం
3. గ్రామీణ ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం
4. కార్మికులందరికీ సముచితమైన విశ్రాంతిని, సాంస్కృతిక అవకాశాలను కలుగజేయడం
పై వాటిలో గాంధేయ సూత్రాలను ప్రతిబింబించే రాజ్య విధాన ఆదేశిక సూత్రాలు ఏవి?
1. ఎ, బి, డి 2. బి, సి
3. ఎ, సి, డి 4. ఎ, బి, సి, డి

326. ఆదేశిక సూత్రాలు న్యాయ సమ్మతం కావని ఏ నిబంధనలో ఉంది?
1. 36 2. 37 3. 38 4. 39

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 291.4 | 292.2 | 293.1 | 294.3 |
| 295.2 | 296.2 | 297.1 | 298.1 |
| 299.1 | 300.2 | 301.3 | 302.4 |
| 303.1 | 304.2 | 305.3 | 306.1 |
| 307.1 | 308.1 | 309.2 | 310.2 |
| 311.3 | 312.4 | 313.3 | 314.2 |
| 315.3 | 316.3 | 317.4 | 318.1 |
| 319.2 | 320.2 | 321.2 | 322.2 |
| 323.4 | 324.3 | 325.2 | 326.2 |

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..